ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.06.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ మూడవసారి అధికారంలోకి రావడానికి రంగం సిద్ధం అయింది.

2. లోక్ సభ ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యం సాధించిన విజయమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

3. మొత్తం 543 స్థానాల్లో సూరత్ స్థానంలో బిజేపి ఎన్నిక ఏకగ్రీవం కాగా , ఇంత వరకు బిజేపి 85 స్థానాలు గెలుచుకుని, 154 స్థానాలలో ఆధిక్యంలో ఉండగా , కాంగ్రెస్ 35 స్థానాలు గెలుచుకుని, 64 చోట్ల ఆధిక్యంలో ఉంది.

4. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో తెలుగు దేశం , జనసేన, బిజేపి కూటమి ఘన విజయం సాధించింది.

**ROUND-UP-23**:

లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండి కూటమి గట్టి పోటీ ఇస్తున్నప్పటికి , బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ మూడవసారి అధికారంలోకి రావడానికి రంగం సిద్ధం అయింది. లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు జరుగుతోంది. అనేక చోట్ల ఫలితాలు వెలువడగా , ఫలితాల సరళి ఇతర చోట్ల కూడా స్పష్టం అవుతోంది. ఆంధ్ర ప్రదేశ్ , ఒడిషా శాసన సభల ఎన్నికల్లో కూడా ఈరోజు వోట్ల లెక్కింపు జరిగింది. వివిధ రాష్ట్రాలలో 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉపఎన్నికలు ఫలితాలు కూడా ఈరోజు ప్రకటిస్తున్నారు. మొత్తం 543 స్థానాల్లో సూరత్ స్థానంలో బిజేపి

ఎన్నిక ఏకగ్రీవం కాగా , ఇంత వరకు బిజేపి 85 స్థానాలు గెలుచుకుని , 154 స్థానాలలో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 35 స్థానాలు గెలుచుకుని, 64 చోట్ల ఆధిక్యంలో ఉంది.

లోక్ సభ ఎన్నికల ఫలితాలు ప్రజలు , ప్రజాస్వామ్యం సాధించిన విజయమని Congress అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. న్యూఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ ఖర్గే... ఏ ఒక్క పార్టీకి ఈ ఎన్నికల్లో మెజారిటీ లేదు కానీ , తాము ప్రజల తీర్పును ఆమోదిస్తున్నామని అన్నారు. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను కాంగ్రెస్ , బీజేపీలు చెరో 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎం తిరిగి కైవసం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి , జనసేన, బిజెపి కూటమి – శాసనసభ, లోక్ సభ ఎన్నికల రెండింటిలోను చారిత్రాత్మక విజయం దిశగా సాగుతోంది.
ఇప్పటికే విజయం సాధించిన ప్రముఖుల్లో వారణాసి నుంచి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ - గాంధీనగర్ నుంచి కేంద్రమంత్రి అమిత్ షా , నాగపూర్ నుంచి నితిన్ గ డ్కరి, గుణ నుంచి జ్యోతిరాధిత్య సిందియా , ముంబై నార్త్ నుంచి పియుష్ గోయల్ ఉన్నారు. బిజెపి సీనియర్ నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్ విదిష ఫాగన్ సింగ్ కులస్తే మాండ్ల ఎస్టి స్థానం గెలవగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రాయి బరేలి సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ డింపుల్ యాదవ్ ఇప్పటికే గెలుపొందారు.

బిజెపి నాయకురాలు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేటీలో నీల్గిరస్ లో ఎల్ మురగన్ అటింగల్ స్థానంలో వి మురళీధరన్ వెనుకంజలో ఉండగా తెలంగాణ మాజీ గవర్నర్ బిజెపి అభ్యర్థి తమిళిసై సౌందర రాజన్ చెన్నై దక్షిణ స్థానంలోనూ నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి ఉమర్ అబ్దుల్లా బారాముల్లా స్థానంలోనూ వెనుకబడి ఉన్నారు.
ఎన్నికల కమీషన్ వెలువరించిన తాజా వివరాల ప్రకారం , 396 స్థానాల ఫలితాలు ఇంకా ప్రకటించవలసి ఉంది.

బిజెపి 85 గెలుచుకుని 154 లో ఆధిక్యంలో ఉంది , కాంగ్రెస్ 35 గెలిచి, 64 ఆధిక్యంలో, సమాజ్ వాది పార్టీ 4 గెలిచి 34 ఆధిక్యంలో ఉంది, తృణముల్ కాంగ్రెస్ పార్టీ 2 స్థానాల్లో గెలిచి, 27 ఆధిక్యంలో, డిఎంకె 22 స్థానాలో ఆధిక్యంలో ఉంది, జెడియూ 12 చోట్ల ఆధిక్యంలో, ఆర్జేడి 4 చోట్ల, వైఎస్సార్ సిపి 4 చోట్ల, ఆమ్ ఆద్మి 2 చోట్ల, ఇతరులు 20 గెలిచి, 73 చోట్ల ఆధిక్యంలో ఉన్నాయి.

ఉత్తరప్రదేశ్లో ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో ఫలితాలు ప్రకటించారు . బిజెపి , కాంగ్రెస్ చెరో స్థానం గెలుచుకున్నాయి . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారణాసిలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయి పై లక్ష 50 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు . సీతపూర్లో కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్ రాథోడ్ విజయం సాధించారు. గుజరాత్లో అన్ని 26 స్థానాలకు ఆధిక్యత ప్రకటించారు . బిజెపి 13 స్థానాలు గెలుచుకుని మరో 12 స్థానాల్లో ముందంజలో ఉంది . కాంగ్రెస్ పార్టీ ఒక స్థానంలో ముందంజలో ఉంది . మహారాష్ట్రలో లోక్సభ ఎన్నికల ప్రాథమిక ఫలితాలు వెలువడుతున్నాయి. ఎన్ డి ఏ కూటమిలో బిజెపి 11 స్థానాల్లోనూ, శివసేన ఏడు స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. మధ్యప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ ఐదు స్థానాలు గెలుచుకుని , 24 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. చత్తీస్గఢ్లో బిజెపి ప్రతి స్థానాల్లో ముందంజలో ఉండగా , కాంగ్రెస్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఒడిశాలో బిజెపి 18 స్థానాల్లో ముందంజలో ఉంది. బిజు జనత దళ్ రెండు స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఒక స్థానంలో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 30 స్థానాలు, బిజెపి 10 స్థానాలు, కాంగ్రెస్ రెండు స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. తెలంగాణలో మొత్తం 17 లోక్సభ నియోజకవర్గాల్లో బిజెపి 8 స్థానాల్లో, కాంగ్రెస్ మరో ఎనిమిది స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా , మజ్లిస్ పార్టీ హైదరాబాద్లో గెలుపొందింది.

ASSEMBLY COUNTING:

ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. మొత్తం 175 స్థానాల్లో టీడీపీ , జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. కూటమి 146 స్థానాల్లో విజయం సాధించి , 19 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. 119 స్థానాల్లో గెలిచిన టీడీపీ 1 7 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. జనసేన 20 స్థానాల్లో విజయం సాధించగా , 1 స్థానంలో ఆధిక్యంలో ఉంది. బీజేపీ 7 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించ్, ఒక స్థానంలో ఆధిక్యంలో కొనసాగుతోంది. వైసీపీ 8 స్థానాల్లో గెలుపొంది, 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కుప్పంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధిక్యంలో ఉండగా , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి భారీ మెజారిటీతో గెలుపొందారు. ఒడిస్సాలో BJP 9 స్థానాలు గెలుచుకుని 71 స్థానాలో ఆధిక్యంలో ఉంది.

DESK